ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23-10.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత్ భారత్ లక్ష్యసాధనకు సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు అవసరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. భాయ్ దూజ్ పర్వదినం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.
3. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు.
4. ఐసిసి మహిళల వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2025లో భాగంగా ఈరోజు ముంబైలో భారత్, న్యూజిలాండ్‌తో తలపడుతుంది.

------------------------

**PREZ-KERALA**

వికసిత్ భారత్ లక్ష్యసాధనకు సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు అవసరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈరోజు కేరళలోని రాజ్‌భవన్‌లో మాజీ రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తర్వాత రాష్ట్రపతి ప్రసంగించారు. జాతి నిర్మాణం, సమగ్రమైన దేశాన్ని రూపొందించడానికి నారాయణన్ తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. విద్య నాగరికతకు పునాది అని ,ఏ సమాజ అభివృద్ధికి అయినా అవసరమని కె.ఆర్. నారాయణన్ విశ్వసించారని తెలిపారు. ఈ కార్యక్రమమలో కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, బీహార్ గవర్నర్ ఆరిఫ్ ముహమ్మద్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ,మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌లను కేరళ గవర్నర్ సత్కరించారు. మాజీ రాష్ట్రపతి కోవింద్ మాట్లాడుతూ, కేరళలోని ఒక చిన్న

గ్రామం నుండి దేశంలోని అత్యున్నత స్థానానికి  కె.ఆర్. నారాయణన్ ఎదిగిన తీరు దేశవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తిదాయకమన్నారు.

**NSD**

-----------------------

**PM - ASEAN**

ఆసియాన్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొంటానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో తాను మాట్లాడానని ఆసియాన్ సదస్సుకు మలేషియా అధ్యక్షత వహిస్తున్నందుకు అభినందించానని మోదీ ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. రాబోయే శిఖరాగ్ర సమావేశాలు విజయవంతం కావాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. 47వ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశం ఇతర శిఖరాగ్ర సమావేశాలతో పాటు ఈ నెల 26 నుండి 28 వరకు మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరుగుతుంది.

**NSD**

-----------------------

**PM BOOTH CAMPAIGN**

'మేరా బూత్ సబ్సే మజ్‌బూత్' కార్యక్రమంలో భాగంగా ఈ సాయంత్రం 6 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీజేపీ-ఎన్డీఏ కార్యకర్తలతో వర్చువల్‌గా సంభాషిస్తారు.  బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏ విజయం సాధించడానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని మోదీ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

-----------------------

**BHAI DOOJ**

ఇవాళ ఉత్తరాది రాష్ట్రాల్లో భాయ్ దూజ్ పండుగను జరుపుకుంటున్నారు. అదే విధంగా దక్షిణాది రాష్ట్రాల్లో భగినీ హస్త భోజనం పండుగను జరుపుకుంటున్నారు. భగినీ అంటే.. సోదరి అని అర్థం. అంటే.. ఇవాళ సోదరి వండి పెట్టే భోజనాన్ని సోదరులు తినాలి. ఇదో మంచి

సంప్రదాయం. సోదరులు.. సోదరి ఇంటికి వెళ్లి.. భోజనం చేసి.. ఆమెకు ఒక చీర, రవికను బహుకరించాలి. ఇది వారి మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని చెబుతారు.

**NSD**

----------------------

**PM- BHAI DOOJ**

భాయ్ దూజ్ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా పౌరులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సోదరులు, సోదరీమణుల మధ్య ప్రేమ, నమ్మకాన్ని సూచించే ఈ పండుగ, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, శ్రేయస్సు, అదృష్టాన్ని తీసుకురావాలని, ఈ బంధం కొత్త బలాన్ని పొందాలని ప్రధానమంత్రి సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

----------------------

**AMIT SHAH GUJRAT**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా గుజరాత్ లో ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు పర్యటిస్తారు. అహ్మదాబాద్‌లోని సనంద్‌లో సనంద్-ఖోరాజ్ GIDC ఆరు లేన్ల రహదారికి ఈరోజు శంకుస్థాపన చేస్తారు. అలాగే గాంధీనగర్‌లోని సెక్టార్-17లో కొత్తగా నిర్మించిన MLA నివాస సముదాయాన్ని ప్రారంభిస్తారు.

**NSD**

----------------------

**MORN.GOYAL- GERMANY**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ ఈరోజు నుండి జర్మనీలో పర్యటిస్తారు. భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యం 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి జర్మనీతో భారత్ భాగస్వామ్యం పెంచడంలో ఈ పర్యటన ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది. జర్మన్ ఆర్థిక

వ్యవహారాలు, ఇంధన శాఖ మంత్రి కేథరీనా రీచేతో గోయల్ ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహిస్తారు. అలాగే, ప్రముఖ జర్మన్ కంపెనీల CEO లతో ముఖాముఖి సమావేశాలు జరుపుతారని మంత్రిత్వ శాఖ తెలిపింది. లక్సెంబర్గ్ ఉప ప్రధానమంత్రి జేవియర్ బెట్టెల్ తో గోయల్ ద్వైపాక్షిక సమావేశం నిర్వహిస్తారు.

**NSD**

----------------------

**MORN. NAVY COMMANDER CONFERENCE**

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో జరిగే భారత నావికాదళ ద్వైవార్షిక కమాండర్ల సమావేశం 2025 రెండవ సంచికలో జాతీయ ప్రయోజనాలు, వికసిత్ భారత్ 2047 దృక్పథంపై ఆయన ప్రసంగిస్తారు. నిన్న ప్రారంభమైన మూడు రోజుల సమావేశంలో ముఖ్యంగా , ఆపరేషన్ సిందూర్ , నావికాదళం కార్యకలాపాలతో పాటు జాతీయ నాయకత్వం , ప్రస్తుత భౌగోళిక-వ్యూహాత్మక వాతావరణంలో సవాళ్లను తగ్గించడంలో నావికాదళ నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ సమావేశం ఒక వేదికగా నిలుస్తోంది. కమాండర్-ఇన్-చీఫ్‌లతో పాటు నావికాదళ చీఫ్ హిందూ మహాసముద్ర ప్రాంతంలోని భద్రతా పరిస్థితికి సంబంధించిన ప్రణాళికలను ఈ సందర్భంగా సమీక్షిస్తారు.

**NSD**

----------------------

**BIHAR ELECTIONS**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండవ చివరి దశకు నామినేషన్ల ఉపసంహరణకు ఈరోజే చివరి తేదీ. నవంబర్ 11న మొదటి దశలో 20 జిల్లాల్లోని 122 నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతాయి

ఈరోజు పలువురు NDA నాయకులు కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తారు. BJP జాతీయ అధ్యక్షుడు J.P. నడ్డా ఔరంగాబాద్‌లోని గోహ్, వైశాలి జిల్లాలోని పటేపూర్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తారు. BJP సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, రాజ్

భూషణ్ చౌదరితో కలిసి భోజ్‌పూర్‌లోని షాపూర్‌లో ఎన్నికల సమావేశాలలో ప్రసంగిస్తారు. పార్టీ ఎన్నికల సహ-ఇన్‌చార్జ్, ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య NDA అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తారు. ఇదిలా ఉండగా రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా కూటమి ఈ రోజు ఉమ్మడి ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించే అవకాశం ఉంది. బీహార్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కృష్ణ అల్లవారు మాట్లాడుతూ మహాకూటమి మొత్తం ఐక్యంగా ఉందని, కలిసి ప్రచారం చేస్తుందని అన్నారు.

**NSD**

----------------------

**RAILWAYS**

ఛాత్ పండుగ రద్దీ దృష్ట్యా రాగల ఐదు రోజుల్లో 1,500 ప్రత్యేక రైళ్లను నడుపుతామని రోజుకు 300 ప్రత్యేక రైళ్లు నడుస్తాయని భారత రైల్వే తెలిపింది. ఈ రైళ్లను సాధారణ రైలు సేవలతో పాటు నడుపుతారు. ఈ సంవత్సరం రాబోయే ఛత్ పూజ పండుగ ప్రయాణ రద్దీని దృష్టిలో పెట్టుకుని భారత రైల్వే ప్రత్యేక రైళ్లను  నడుపుతుందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. అక్టోబర్ 1 నుండి వచ్చే నెల 30 వరకు 61 రోజుల పాటు దేశవ్యాప్తంగా 12 వేలకు పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు తెలిపింది.

**NSD**

----------------------

**SABARIMALA GOLD SCAM-ARREST**

శబరిమల బంగారు దుర్వినియోగం కేసులో మాజీ శబరిమల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మురారి బాబును అరెస్టు చేశారు.  నిన్న రాత్రి ప్రత్యేక దర్యాప్తు బృందం కొట్టాయం జిల్లాలోని ఆయన నివాసం నుండి అదుపులోకి తీసుకుంది. 2019లో ఈ కుంభకోణం జరిగినప్పుడు మురారి బాబు శబరిమల ఆలయంలో అధికారిగా ఉన్నారు. ఆలయం నుండి బంగారు పూత పూసిన ప్యానెల్‌లు ఫ్రేమ్‌లను దొంగిలించడం అక్రమంగా రవాణా చేయడం వంటి కేసుల్లో ఆయన నిందితుడు. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు ఆయనను సస్పెండ్ చేసింది.

**NSD**

-----------------------

**PM MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 26న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 127వ సంచిక. ఈనెల 24 లోగా ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1800-11-7800 కు డయల్ చేసి తమ అభిప్రాయాలు, సూచనలను తెలియజేయవచ్చు. నరేంద్రమోదీ యాప్, మై గవ్ ఓపెన్ ఫోరమ్ ద్వారా కూడా ప్రజలు తమ సూచనలు తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

-----------------------

**STOCKS-1100**

దేశీయ సూచీలు, సెన్సెక్స్ , నిఫ్టీ ఈరోజు లాభాలతో కొనసాగుతున్నాయి. కడపటి వార్తలందేసరికి సెన్సెక్స్ 645 పాయింట్లు పెరిగి 85 వేల 72 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 183 పాయింట్లు పెరిగి 26 వేల 52 వద్ద కొనసాగుతోంది. రంగాల పరంగా, ఆటో, ఐటీ, PSU బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్‌తో సహా అన్ని రంగాల సూచీలలో కొనుగోళ్లు కనిపించాయి.

**NSD**

-----------------------

**IMD- WEATHER AQI**

ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలలో ఈరో  భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అండమాన్ నికోబార్ దీవులు, కేరళ, మాహే, కొంకణ్,

గోవాలలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో ఈరోజు ఇలాంటి పరిస్థితులు ఉంటాయని అంచనా వేసింది. లక్షద్వీప్, ఒడిశా, తెలంగాణలలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD పేర్కొంది.

**NSD**

----------------------

**ICC WOMEN’S CRICKET**

ఐసిసి మహిళల వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2025లో భాగంగా ఈరోజు నవీ ముంబైలోని డివై పా టిల్ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటల కు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ ఇరు జట్లకు చాలా కీలకం ఎవరు ఓడినా టోర్న మెంట్ నుండి నిష్క్రమిస్తారు. ఇండోర్‌లోని హోల్కర్ క్రికెట్ స్టేడియంలో నిన్న రాత్రి ఆస్ట్రేలియా, ఇంగ్లాం డ్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించింది.

**NSD**

----------------------

**REV. MEN'S CRICKET**

మూడు వన్డేలో సిరీస్ లో భాగంగా ఈ రోజు అడిలైడ్‌లో జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్ లో కడపటి వార్తలు అందే సరికి భారత్ 45 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 226 పరుగులతో ఆడుతోంది. కాగా అంతకుముందు టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ భారత్‌ను ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. భారత్ కు ఇది తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్ ఆదివారం పెర్త్ లో జరిగన మ్యాచ్ లో భారత పై ఏడు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించిన విషయం తెలిసిందే..

**NSD**

----------------------

**BS::JATIN DP-I 23.10.2025**

**PREZ-KERALA**

President Droupadi Murmu has stressed that equal opportunities for every section of society, especially for the weakest and the marginalized section, is required to achieve the vision of Viksit Bharat. She was addressing the gathering after unveiling of the bust of former President KR Narayanan at Rajbhavan in Kerala today.

Highlighting the contribution made by former President KR Narayanan, the President said, he left behind a legacy of integrity, compassion and high democratic spirit. She said, Mr. Narayanan devoted his life to nation building and for shaping a more inclusive country. She said, KR Narayanan firmly believed that education is the base of civilization and it is essential for the development of any society.

Governor Rajendra Vishwanath Arlekar, former President Ram Nath Kovind, Bihar Governor Arif Muhammad Khan were present on this occasion. The Governor of Kerala felicitated President Murmu and former President Ram Nath Kovind. In his address, Mr. Kovind said, KR Narayanan's remarkable journey from a small village in Kerala to the highest office of the country continues to inspire millions across the nation with hope and confidence.

**<><><>LEMI G.NAIR/THIRUVANANTHAPURAM/MAIL/1119 HRS**

**BS DP-I 23.10.205**

**SABARIMALA GOLD SCAM-ARREST**

Former Sabarimala Administrative Officer Murari Babu has been arrested in connection with the Sabarimala gold misappropriation case, after several hours of questioning. He was taken into custody from his residence in Kottayam district by the Special Investigation Team last night.

Murari Babu was the official at the Sabarimala temple when the alleged scam took place in 2019. He is an accused in cases related to the theft and illegal transport of gold-plated panels and frames from the

temple. He was suspended by the Travancore Devasom Board.

In its probe, the SIT found that Babu was a key link in the conspiracy that spanned from 2019 to 2024. It was during his tenure as Administrative Officer in 2019 that the practice of replacing gold plating on the Dwarapalaka plates and wooden frames with copper plating allegedly began. He was also accused of forging documents. The SIT first registered two separate FIRs and named 10 people as accused, including the prime accused Unnikrishnan Potti, who has been arrested. Babu is also an accused in both the FIRs.

SIT has begun questioning the security and temple staff who were on duty when the gold panels were removed from Sabarimala. The local court has given custody of the first accused Potti, to the SIT till 30th of this month.

**<><><>AISHWARYA/IANS/1145**

**BHAI DOOJ**

The festival of Bhai Dooj is being celebrated today. The festival comes after Diwali and marks the end of the five-day long festivities. It is known by different names in various parts of country, like Bhai Phota, Bhaubeej, Bhai Tika or Yama Dwitiya. It symbolizes the eternal affection, protection, and blessings shared among brothers and sisters. On this auspicious day, sisters adorn tilak on their brothers' forehead and pray for their safety and long life. In return, brothers promise to protect and look out for their sisters.

**CHIRAG/NET/0627HRS**

**PM- BHAI DOOJ**

Prime Minister Narendra Modi has extended his wishes to citizens on the occasion of Bhai Dooj. In a social media post, the Prime Minister said that the festival of Bhai Dooj symbolizes mutual love and trust between brothers and sisters and brings happiness, prosperity, and good fortune into everyone's life. Mr Modi also wished renewed strength to the bond of

relationship between brothers and sisters.

**<><>RISHU/1015 HRS**

**BS::JATIN DP-I 23.10.2025**

**AMIT SHAH GUJRAT**

Home and Cooperation Minister Amit Shah will lay the foundation stone of the Sanand-Khoraj GIDC six-lane road in Sanand, Ahmedabad today. He will also inaugurate the newly constructed MLA Residence Complex in Sector-17, Gandhinagar. The Minister is on a two-day visit to Gujarat.

**<><><>MAYUR SOLANKI/AHMEDABAD/MAIL/1017 HRS**

**MK MP-1**
**23.10.2025**

**IMD- WEATHER AQI**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Andhra Pradesh and Karnataka today. It has also predicted heavy rainfall over Andaman and Nicobar Islands, Kerala, Mahe, Konkan and Goa. Similar conditions will prevail for the day over Maharashtra, Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal. IMD has also forecast thunderstorms with lightning and gusty winds over Lakshadweep, Odisha and Telangana.

Meanwhile, the air quality in Delhi-NCR continues to remain in the very poor category. According to the Central Pollution Control Board, Delhi's air quality index was recorded at 332 at 6 AM this morning. The sub-committee of the Commission for Air Quality Management has already imposed Graded Response Action Plan- GRAP-2 restrictions in the National Capital Region.

An Air Quality Index between 0 and 50 is considered good, 51 and 100 satisfactory, 101 and 200 moderate, 201 and 300 poor, and 301 and 400 very poor. An AQI between 401 and 450 is considered severe.

**<><>RISHU/0658HRS**

**MK MP-II 23.10.2025**

**REV. MEN'S CRICKET**

In Men’s Cricket, India were ............. for ................ against hosts Australia in the second ODI of the three-match series at Adelaide, when reports last came in.

Earlier, Mitchell Marsh won the Toss and invited India to bat first. This is a must-win game for Shubman Gill led Men in Blue, as a loss would mean that they would lose the series as well. Australia kicked off the three-match ODI series with a comfortable seven-wicket win over India in Perth on Sunday.

**CHIRAG/NET/0851 HRS**

**BS DP-I 23.10.2025**

**PM - ASEAN**

Prime Minister Narendra Modi has said that he will join the ASEAN Summit virtually. In a scoial media post, Mr Modi said that he held a conversation with his Malaysian counterpart Anwar Ibrahim and congratulated him on Malaysia assuming the ASEAN Chairmanship. The Prime Minister also conveyed his wishes for the success of upcoming Summits and reaffirmed his commitment to further deepening of the ASEAN-India Comprehensive Strategic Partnership. The 47th ASEAN Summit along with other Summits will be held in Kuala Lumpur, Malaysia, from 26 to 28 of this month.

**RISHU/SAMARTH/1047 HRS**

**BS DP-I**
**23.10.2025**

**PM BOOTH CAMPAIGN**

Prime Minister Narendra Modi will virtually engage in dialogue with workers of BJP-NDA at around 6 PM this evening under the 'Mera Booth Sabse Mazboot' program. In a social media post, Mr Modi underlined that the BJP-NDA workers are steadfast in the field with unprecedented energy and dedication to ensure the victory of BJP-NDA in the Bihar Assembly elections. He said that their participation at every level of the organization, from public outreach and dialogue, is NDA's greatest strength.

**<><><>BHANU/PRIYA/1048 HRS**

Today is last date for withdrawal of candidature for second and final phase of Bihar Assembly elections. 122 constituencies spread over 20 districts will go to polls in this phase on 11th of November. Our correspondent takes a look on the campaigning in Bihar:

**[V/C-DHARMENDRA - 49 SECS]**

***Today, several NDA leaders will campaign in support of the alliance's candidates. BJP National President J.P. Nadda will address election rallies in Goh in Aurangabad and Patepur in Vaishali Districts. Senior BJP leader and Union Minister Giriraj Singh, along with Raj Bhushan Chaudhary, will address election meetings in Shahpur in Bhojpur. The party's election co-in-charge and Uttar Pradesh Deputy Chief Minister Keshav Prasad Maurya will also campaign in support of NDA candidates. Meanwhile, the Grand Alliance led by the Rashtriya Janata Dal and the Congress is likely to announce its joint strategy and campaign program today. Bihar in-charge of Congress Krishna Allavaru has said that the entire Grand Alliance is united and will campaign together. DHARMENDRA KUMAR RAI AKASHVANI NEWS PATNA***.

**<><><>**

Indian Railways will run 1 thousand and 500 Special Trains over the next five days to cater to Chhath festival rush with an average of 300 special trains per day. These trains will be operated in addition to the regular train services. Ministry of Railways said that for the upcoming Chhath Puja and ongoing Diwali season this year, Indian Railways is running a robust special train schedule to manage the festive travel rush. It added that over a duration of 61 days, starting from 1st October to 30th of next month, more than 12 thousand special trains are being operated across the country. Passengers appreciate special arrangements by Railways across the country aiming to enhance experience amid festive rush.

**<><><>**

**STOCKS-1100**

Benchmark domestic equity indices, Sensex and Nifty rallied in early trend today. The Sensex advanced 645 points to 85 thousand 72, while the Nifty soared 183 points to 26 thousand 52, when reports last came in. On the sectoral front, buying was seen across all the sectoral indices including Auto, IT, PSU Bank, Financial Services.

**<><>BHUPENDRA/1058**